అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి


మహబూబాబాద్ రూరల్: సింగారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్


మరిపెడ రూరల్: గుండెపుడిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సైదులు


తొర్రూరు రూరల్: గుర్తూరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


గార్ల: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మరిపెడ: ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న కమిషనర్ రాజు


డోర్నకల్: వెన్నారంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

మరిపెడ రూరల్: ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రజలంతా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సైదులు తెలిపారు. మండలంలోని గుండెపుడి, వీరారం, గాలివారిగూడెం, అబ్బాయిపాలెం, చిల్లంచర్ల, రాంపురం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, ఎంపీటీసీ పులుసు రజితచిరంజీవి, సర్పంచులు నూకల కిషన్‌రెడ్డి, అజ్మీర పద్మహరినాయక్, మణిఇద్దయ్య పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు, సోమారం, ఖానాపురం, అమ్మాపురం గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రవీంద్రాచారి, సంపత్, యాకయ్య, సోమలక్ష్మి, ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మాధవి, శోభ, ఉప్పలయ్య, ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మరిపెడ: ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వార్డులో ప్రజాపాలనపై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌లోని 15వార్డులతో పాటు మండలంలోని వెన్నారం, ఉయ్యాలవాడ, చిలుకోడు, పెరుమాళ్లసంకీస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ చలపతిరావు, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కురవి: సీరోలు, కురవి మండలాల్లో తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీఓ సరస్వతీ, ఏఓ మంజుఖాన్ తదితరులు పాల్గొన్నారు. కాగా కౌంటర్ల సమీపంలో కాంగ్రెస్ నాయకులు దరఖాస్తులను నింపారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని సింగారం, ఇస్లావత్ తండా(ఎస్), మాధవాపురం, ఇస్లావత్ తండా (ఎం), లక్ష్మీపురం(బి), లక్ష్మీపురం తండా గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ హరిప్రసాద్, పీఆర్ ఏఈ రాజశేఖర్, ఏపీఎం తిలక్, సీసీలు సుమలత, ధనుంజయ, ఏఈ భోజ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

గార్ల: ప్రజాపాలన గ్రామసభలో ఆరుగ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి అన్నారు. గార్ల, పెద్దకిష్టాపురం, పుల్లూరు, చిన్నకిష్టాపురం పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, కుంతి, రుక్మిణి, జ్యోతి, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీఓ రవీందర్, ఏఓ రామారావు పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఇతరుల మాయ మాటలు నమ్మి ఆందోళన పడకుండా నెమ్మదిగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ శేశాద్రి, తహసీల్దార్ రాజు లబ్ధిదారులను కోరారు. మండలంలోని దుర్గాభవాణి తండా, ఎర్రబెల్లిగూడెం, ఆలేరు, రామన్నగూడెంలో దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

పెద్దవంగర: ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. మండలంలోని చిట్యాల, చిన్నవంగర, ఉప్పరగూడెం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఉపసర్పంచ్ లచ్చమ్మ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలో బొడ్లాడ, దాట్ల, కుమ్మరికుంట్ల, దంతాలపల్లి గ్రామాలలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజాప్రతినిధులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం, మేఘ్యా తండా గ్రామ పంచాయతీల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్, విద్యుత్‌శాఖ ఏఈ నవ్య, ఎంపీఓ యాకయ్య పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి

మహబూబాబాద్: సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు హరిలాల్ డిమాండ్ చేశారు. గోర్‌సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సురేష్, సాగర్, అనిల్, సుమన్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

గార్ల: గార్ల మండలంలో అక్రమ వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గార్ల పట్టణంలో గ్రామకంఠం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంచాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ధర్నాలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాసరావు, మండల కార్యదర్శి వెంకన్న, నర్సింహారావు, కోటి, జనార్దన్, లోకేష్, రాములు పాల్గొన్నారు.

ధాన్యం ట్రాక్టర్ బోల్తా..

కేసముద్రం: ధాన్యం లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలంలోని బిచ్చానాయక్‌తండాజీపీ శివారు రాజీవ్‌నగర్‌తండా క్రాస్‌రోడ్డు సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ అమ్ముకునేందుకు రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్తుండగా.. ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనక నుంచి వస్తున్న మరో ట్రాక్టర్ ఓవర్‌టేక్ చేయబోగా అదుపుతప్పి రోడ్డుపక్కకు దూసుకెళ్లి బోల్తాకొట్టింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పినట్లయింది. ఎక్కడి నుంచి ట్రాక్టర్లు వస్తున్నాయనే విషయం తెలియలేదు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గార్ల: చదువుకున్న పాఠశాలపై మమకారంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగావత్ వెంకన్న ముల్కనూరు హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశాడు.

క్లుప్తంగా

మంత్రి 'పొంగులేటి'కి సన్మానం



డోర్నకల్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని మంగలగూడెం నుంచి ముల్కలపల్లి మీదుగా తిరుమలాయపాలెం వెళ్తుండగా పార్టీ మండల అధ్యక్షుడు ధరంసోత్ జగదీష్, సర్పంచ్ జవ్వాది రాంప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో బాప్‌చంద్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన రాములునాయక్



మహబూబాబాద్ రూరల్: వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలను హైదరాబాదులో పార్టీ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రాములు నాయక్ మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు.

న్యూ ఇయర్ వేడుకలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సరం దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆంగోతు బిందు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జైలర్‌కు శుభాకాంక్షలు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ సబ్‌జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావును పలువురు కలిసి మంగళవారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుడు శంతన్ రామరాజు, టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర సంయుక్త కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు గాంధీ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్ నియామకంపై హర్షం

మహబూబాబాద్ రూరల్: సింగరేణి సీఎండీగా నేనావత్ బలరాంనాయక్ నియామకంపై యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ వంశీనాయక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సారీ, సోమన్న పాల్గొన్నారు.

ఒడిలో చిన్నారితో విధి నిర్వహణ



కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో 10వ నంబర్ కౌంటర్ వద్ద అంగన్‌వాడీ టీచర్లతోపాటు వ్యవసాయ శాఖ ఉద్యోగి రమ్య తన ఒడిలో చిన్నారిని ఎత్తుకొని విధులు నిర్వర్తించింది.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శేషు, ఇందిర, సుల్తానా, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్, 370 జీఓ రద్దు చేస్తాం


గూడూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

గూడూరు: గత ప్రభుత్వ అరాచక పాలనలో విసిగిపోయిన ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగుల కృషి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్, 370 జీఓ రద్దు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, శ్రీదేవి, జెడ్పీ కోఆప్షన్ ఎండి.ఖాసీం, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీఓ రోజారాణి, ఎంపీటీసీలు నూకల రాధిక, కత్తి స్వామి పాల్గొన్నారు. స్థానిక సనాతన శివాలయం, శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయాలలో పూజలు చేశారు.

అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తాం

కేసముద్రం: అర్హులైన వారందరికీ గ్యారంటీల పథకాలను తప్పకుండా అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం స్టేషన్, కేసముద్రవిలేజ్, కల్వల, ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. గత ప్రభుత్వ అరాచకపాలనను చూడలేక ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకుంటామన్నారు. కాగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ సీనియర్ జర్నలిస్ట్ వేల్పుల రాజమల్లుయాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతి నెలా రూ.5వేల ఆర్థిక సాయం, ఇంటి స్థలంతోపాటు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారి సూర్యనారాయణ, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రవీరందర్‌రావు, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, బట్టు శ్రీను, ప్రభాకర్, రామ్మూర్తి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'చట్టాలను రద్దు చేయాలనడం దుర్మార్గం'

బయ్యారం: ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులను భంగం కలిగించేవిధంగా కొందరు గిరిజనేతరులు దీక్షలు చేయటం తగదని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కొర్స నరేష్ అన్నారు. మంగళవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో గిరిజనచట్టాలకు విరుద్ధంగా వ్యాపారాలు, నిర్మాణాలు నిర్వహిస్తున్న వారు చట్టాలను రద్దు చేయాలనడం దుర్మార్గమన్నారు.

అన్నదానం

కేసముద్రం: హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, పరాంకుశం శ్రీహరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాముడి అక్షింతల ఊరేగింపు


డోర్నకల్: ఊరేగింపులో పాల్గొన్న నాయకులు

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో మంగళవారం అయోధ్య రాముడి అక్షింతలు, రాముడి ఫొటోలు, ఆహ్వాన పత్రికలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్, ఎంపీటీసీ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో సోమ, మంగళవారాలలో రామభక్తులు కమిటీ ప్రతినిధులు అయోధ్య నుంచి ఇటీవల గూడూరుకు చేరిన అక్షింతలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయోధ్య ట్రస్టు కమిటీ ప్రతినిధి పింగిళి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముడి మందిర నిర్మాణ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శనాల సుస్మిత రవీందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యాదర్శి మహేష్ గౌడ్, పూర్ణచందర్, మురళీ పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రతిభ


వెంకటేశ్వర్లును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: డిసెంబర్ 30, 31 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు మహంకాళి వెంకటేశ్వర్లు ఎంపికయ్యాడని హెచ్ఎం వీరయ్య మంగళవారం తెలిపాడు. రాష్ట్రస్థాయి పోటీలలో ఐదు కిలోమీటర్ల వాకింగ్ పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించాడన్నారు. ఫిబ్రవరిలో 8నుంచి 11వరకు హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపాడు. వెంకటేశ్వర్లను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పీటర్, ప్రవీణ్ కుమార్, రామ్మోహన్ రావు, ఉప్పలయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, స్వప్న, కోటయ్య, కామేశ్వరరావు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

పెద్దవంగర: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం లీలాశోభ అన్నారు. మంగళవారం పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు 'రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్' ప్రెసిడెంట్ మామిడాల రమేష్ బాబు, సెక్రటరీ బండి మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రహమాన్, భాస్కర్ రెడ్డి, కృష్ణ, సురేష్, వహీద్ పాషా, అమర్, సీఆర్పీ రంగయ్య పాల్గొన్నారు.

'ఉద్యమాలకు పదవీ విరమణ లేదు'


మాట్లాడుతున్న జి.నాగయ్య

నెహ్రూసెంటర్: ఉద్యోగానికి పదవీ విరమణ ఉంటుంది, కానీ ప్రజా ఉద్యమ నాయకులకు, ప్రజా ఉద్యమాలకు పదవీ విరమణ ఉండదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సెంట్రల్ రైల్వే ఉద్యోగి, కార్మిక నాయకుడు గుండా వెంకటేశ్వర్లు పదవీ విరమణ సభ మంగళవారం నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర్లు ఉపేంద్ర దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, రాజమౌళి, సామ మల్లారెడ్డి, రాజన్న, ప్రమీల పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజాపాలన పర్యవేక్షణ


కురవి: మండల కేంద్రం శివారు రేకులతండా, తులిస్యాతండా జీపీల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బానోత్ రమేష్ సందర్శించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

నివాళి



మరిపెడ రూరల్: మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె వెంట బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నున్న రమణ, అడ్వకేట్ అప్పారెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

తెల్ల గులకరాళ్ల టిప్పర్ పట్టివేత



గార్ల: మండలంలోని కొత్తపోచారం సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా తెల్లగులకరాళ్లను తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై జీనత్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈ టిప్పర్లు ఖమ్మం జిల్లాకు చెందినవిగా గుర్తించామని పేర్కొన్నారు. టిప్పర్లపై బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై వెల్లడించారు.

సబ్‌రిజిస్ట్రార్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని దైవ కృప చిల్డ్రన్స్ హోంలో మంగళవారం జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తస్లీమా కేక్ కట్ చేసి పిల్లల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు లోకేష్, వీరన్న, విశ్వేశ్వర రావు, స్వరూప పాల్గొన్నారు.

సన్మానం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలోని బ్లెస్డ్ చర్చిలో నూతన సంవత్సర వేడుకల నిర్వహణలో భాగంగా చర్చి బాధ్యులు రెవరెండ్ ఫాదర్ ప్రేమానందం, రెవరెండ్ స్టెల్లా మేరీ గ్రేస్ అమ్మగారు మంగళవారం సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్యను సన్మానించారు.

కళాకారుల ప్రదర్శన

కురవి: మండల కేంద్రంలోని ప్రజాపాలన కార్యక్రమం కేంద్రంలో ఆరు గ్యారంటీలను పాటల రూపంలో పాడుతూ ప్రజలకు కళాకారులు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బండ వెంకన్న, కళాకారులు వెంకన్న, బొందయ్య, సురేష్, వెంకటేష్, శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, అశ్విని, కవిత, యాకూషావలీ పాల్గొన్నారు.

ఫ్లెక్సీల దగ్ధం

మరిపెడ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ ధ్వంసం చేసి అనంతరం వాటిని దగ్గం చేశారు.

విద్య పురోగతికి పాటుపడాలి

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడే ఉన్నతి విద్య పురోగతికి ఉపాధ్యాయులు పాటుపడాలి మండల నోడల్ అధికారి సీహెచ్ ఉపేందర్ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నమడూరు హైస్కూల్‌లో పాఠశాల ప్రార్థన సమయానికి ఉన్నతి బృందం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించింది. అనంతరం ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డుల నమోదు వంటి కీలక అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉన్నత విద్య అమలు తీరుపై ఆరా తీశారు. పరిశీలనలో ఉన్నతి బృంద సభ్యులు పి రామ్మూర్తి, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి శివారు బంకతండాకు చెందిన రైతు బానోత్ అచ్చాకు చెందిన పాడి గేదె మేత కోసం మండల కేంద్రం శివారులోకి వెళ్లింది. మేత మేస్తూ ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

ఉద్యమకారుల దరఖాస్తు



గార్ల: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలు కెళ్లిన ఉద్యమకారులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, మోత్కూరి సాగర్, రూపన్ శంకర్‌లు మంగళవారం గార్లలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో మండలంలో తొలిసారి సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుకు ఉద్యమంలో రైల్వే కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని జతపరిచినట్లు ఉద్యమకారులు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు పింఛన్‌తోపాటు, 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఉద్యమకారులు కోరారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి మాలాధారుల భజనలు, నామస్మరణతో మారుమ్రోగింది. బ్రాహ్మణపల్లికి చెందిన దోసపాటి శ్రీనివాస్‌గౌడ్ అయ్యప్పస్వామి మాలాధారణ 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నారీకేళ కలశ పడిపూజ ఏర్పాటు చేశారు. సర్వాంగసుందరంగా పలు రకాల పూలతో ఏర్పాటు చేసిన మండపంపై నరేష్‌శాస్త్రి గణపతి, సుబ్రమణ్య, అయ్యప్పస్వామి అష్టోత్తర పూజలు చేశారు. స్థానిక భజనబృందం పానుగంటి శ్రీనివాస్‌గౌడ్, కల్యాణరాముడు, గురుస్వాములు జున్నూరు చంద్రమౌళి, అజయ్, దారం శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, రంజిత్, భక్తులు పాల్గొన్నారు.